www.sakshieducation.com



# 2012

## PAPER II

*Time : 3 Hours* *Max. Marks : 150*

***Note :*** *The candidate has to answer **15** questions @ **5** questions from each section. Each question carries **10** marks.*

*The Question Paper is set in English and translated into Telugu language. The English version will be considered as the authentic version for valuation purpose.*

సూచనలు : అభ్యర్థి **15** ప్రశ్నలకు సమాధానము వ్రాయాలి ఒక్కొక్క విభాగం నుండి **5** ప్రశ్నలు వ్రాయాలి.

ప్రతి ప్రశ్నకు **10** మార్కులు.

ప్రశ్నపత్రము ఇంగ్లీషులో తయారుచేయబడి తెలుగు భాషలోకి తర్జుమా చేయబడినది. సమాధాన పత్రము వాల్యూ చేయునపుడు ఇంగ్లీషు ప్రశ్నపత్రము ప్రామాణికముగా తీసుకొనబడును.

---

### SECTION I

### భాగము I

1. (a) Give a detailed account of Harappans' town planning and evaluate the various reasons for its decline.

**OR**

(b) Describe the similarities and differences of Buddhism and Ashoka's 'Dhamma'. Discuss the impact of both on ancient Indian Society.

(ఎ) హరప్పా నాగరికత నాటి నగర ప్రణాళికను విస్తృతముగా వివరిస్తూ మరియు దాని పతనమునకు దారితీసిన వివిధ కారణములను విశదీకరించుము.

లేదా

(బి) బౌద్ధ మతము మరియు అశోకుని 'ధమ్మ' ముల యందు సారూప్యతలు మరియు బేధములను వర్ణిస్తూ, ప్రాచీన భారత సమాజముపై రెండింటి ప్రభావమును చర్చింపుము.



www.sakshieducation.com

www.sakshieducation.com

2. (a) What are the medieval Indian Temple construction styles ? Discuss with suitable examples.

**OR**

(b) Examine the factors behind the rise of Shivaji. Do you feel that he was a nationalist leader ? Support.

(ఎ) మధ్యయుగ భారత దేశ దేవాలయ నిర్మాణ శైలిలు ఏవి ? తగిన ఉదాహరణలతో చర్చింపుము.

**లేదా**

(బి) శివాజీ విజృంభణకు గల కారణములను పరిశీలిస్తూ మరియు అతనిని ఒక జాతీయ నాయకునిగా భావించుచున్నావా ? సమర్థించుము.

3. (a) Discuss about the various stages of British colonialism and its impact on Indian Society.

**OR**

(b) What was the impact of the First and Second World Wars on the Indian National Movement ? Explain.

(ఎ) బ్రిటిష్ వలసవాద వివిధ దశలను మరియు భారత దేశ సమాజముపై దాని ప్రభావమును చర్చింపుము.

**లేదా**

(బి) భారత స్వాతంత్ర్యోద్యమముపై మొదటి మరియు రెండవ ప్రపంచ యుద్ధముల ప్రభావమెట్టిది ? వ్యాఖ్యానించుము.

4. (a) Explain the main features of the religious and social reform movements and evaluate their role in the making of Modern India.

**OR**

(b) How far have the oppressed caste movements and their leaders helped the downtrodden people for their upliftment ?

(ఎ) మత మరియు సాంఘిక సంస్కరణోద్యమముల ముఖ్య లక్షణములను వివరించుము మరియు ఆధునిక భారతదేశ నిర్మాణములో వాటి పాత్రను మూల్యాంకనము చేయుము.

**లేదా**

(బి) అణగద్రొక్కబడిన ప్రజల అభివృద్ధికొఱకు ఉత్పీడిత కులాల నాయకులు మరియు ఉత్పీడిత కుల ఉద్యమాలు ఎంత వరకు దోహద పడినవి ?



www.sakshieducation.com

www.sakshieducation.com

5. (a) Estimate the role of women in the National Movement. Do you consider that their participation was an indication for the women empowerment in those days ?

**OR**

(b) What was the role of Socialists and the influence of Socialistic ideas on the Pre and Post Independence India ?

(ఎ) జాతీయోద్యమములో స్త్రీల పాత్రను అంచనావేయుము. ఆ రోజులలో ఉద్యమములలో వారు పాల్గొనుట మహిళా సాధికారతకు సూచనగా నీవు భావించగలవా ?

లేదా

(బి) స్వాతంత్ర్యానికి పూర్వము మరియు స్వాతంత్ర్యానంతర భారత దేశముపై సోషలిస్టుల పాత్ర మరియు సోషలిస్టు భావాల ప్రభావమెట్టిది ?

## SECTION II
## భాగము II

6. (a) Explain the social structure during the Satavahana period and also discuss the contributions of Satavahanas to the society.

**OR**

(b) Give an account of the socio-cultural and religious conditions of the people after the downfall of Satavahana dynasty.

(ఎ) శాతవాహనుల కాలంనాటి సామాజిక నిర్మాణమును వివరించుము మరియు సమాజమునకు శాతవాహనులు చేసిన సేవలను కూడా చర్చింపుము.

లేదా

(బి) శాతవాహన వంశ పతనానంతరం ప్రజల సాంఘిక, సాంస్కృతిక మరియు మత పరిస్థితులను గురించి తెల్పుము..

7. (a) Describe the Kakatiya style of architecture and discuss how the agriculture and irrigation system was developed during that period.

**OR**

(b) Evaluate the development of Telugu Language and Literature between A.D. 1000 and A.D. 1565, with special reference to women poets.

(ఎ) కాకతీయుల వాస్తు శైలిని వర్ణింపుము మరియు ఆ కాలంలో వ్యవసాయము మరియు నీటిపారుదల విధానము ఎట్లు అభివృద్ధి చెందినదో చర్చించుము.

లేదా

(బి) క్రీ.శ. 1000 మరియు క్రీ.శ. 1565 సం.ల మధ్య తెలుగు భాష మరియు సాహిత్యముల అభివృద్ధితో పాటు ప్రత్యేకముగా కవయిత్రుల సందర్భములో మూల్యాంకనము చేయుము.



www.sakshieducation.com

www.sakshieducation.com

8. (a) Discuss about the role of the Andhras during different phases of National Movement.

OR

(b) Examine the growth and development of Communist ideology and literary contributions of the great poet Sri-Sri and others in Andhra.

(ఎ) జాతీయోద్యమములోని వివిధ దశలలో ఆంధ్రుల పాత్రను గురించి చర్చింపుము.

లేదా

(బి) ఆంధ్రలో కమ్యూనిష్టు భావజాలాభివృద్ధి, మహాకవి శ్రీ-శ్రీ మరియు ఇతరుల సాహిత్య సేవలను పరిశీలింపుము.

9. (a) Write an essay on the life of rural people and agrarian conditions under the Asaf Jahi's rule.

OR

(b) Explain the reasons for the socio-cultural awakening and Dalit Movements in Telangana.

(ఎ) ఆసఫ్ జాహి రాజుల పాలనలో గ్రామీణ ప్రజల జీవితం మరియు వ్యవసాయ పరిస్థితుల పై ఒక వ్యాసము వ్రాయుము.

లేదా

(బి) తెలంగాణాలో సాంఘిక-సాంస్కృతిక చైతన్యం మరియు దళిత ఉద్యమములకు కారణములను విశదీకరించుము.

10. (a) Analyse the fundamental base for Telangana Peoples Armed Struggle and the historical significance of the movement.

OR

(b) Critically examine the situations that led to integration of Hyderabad State into the Indian Union and later formation of Andhra Pradesh.

(ఎ) తెలంగాణా ప్రజల సాయుధ పోరాటం యొక్క ప్రాథమిక భూమిక మరియు దాని చారిత్రక ప్రాధాన్యతను విశ్లేషింపుము.

లేదా

(బి) భారత యూనియన్‌లో హైదరాబాదు రాష్ట్ర విలీనమునకు, అనంతరం ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు దారితీసిన పరిస్థితులను విమర్శనాత్మకంగా పరిశీలింపుము.



www.sakshieducation.com

www.sakshieducation.com

## SECTION III

## భాగము III

**11.** (a) Explain the Right to Equality guaranteed under the Constitution of India in the light of the doctrine of reasonable classification.

**OR**

(b) Analyse the concept and importance of Directive Principles of State Policy. Explain the relationship and difference between the Fundamental Rights and the Directive Principles.

(ఎ) రాజ్యాంగం ద్వారా సంక్రమించిన సమానత్వపు హక్కును విశదీకరిస్తూ సంబంధిత సహేతుక వర్గీకరణ సిద్ధాంతము (doctrine of reasonable classification) ను విపులీకరించుము.

లేదా

(బి) నిర్దేశిక నియమాల భావన (concept), విశిష్టత మరియు ప్రాముఖ్యతలను విశ్లేషించుము. ప్రాథమిక హక్కులు మరియు నిర్దేశిక నియమాల మధ్య సంబంధాన్ని మరియు తారతమ్యాలను వివరించుము.

**12.** (a) Discuss the administrative relations between the Union and the States. How are the Inter State Water Disputes resolved in India ?

**OR**

(b) Discuss the powers and functions of the Election Commission of India and explain its role in protection of representative democracy in India.

(ఎ) భారత దేశంలో కేంద్ర మరియు రాష్ట్రాల మధ్య ఉన్న పరిపాలనా పరమైన సంబంధాలను చర్చించుము. అంతరరాష్ట్ర నీటి వివాదాలు భారత దేశంలో ఎలా పరిష్కరించబడుతాయో వివరించుము ?

లేదా

(బి) భారత ఎన్నికల సంఘము (Election Commission) యొక్క అధికారాలను మరియు విధులను చర్చించుము. మన దేశంలోని ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో దాని యొక్క పాత్రను వివరించుము ?

**13.** (a) Explain the privileges and immunities of legislature under the Constitution of India. How far can the judiciary interfere with such privileges and immunities ?

**OR**

(b) Discuss the grounds on which administrative action may be reviewed by the judiciary, and the various modes of such judicial review.



www.sakshieducation.com

SAKSHI

(ఎ) భారత రాజ్యాంగం ప్రకారం మన శాసన వ్యవస్థకు ఉన్న ప్రత్యేక హోదా, అధికారాలు మరియు మినహాయింపులను వివరించుము. అట్టి ప్రత్యేక లేదా విశేష అధికారాల విషయంలో న్యాయ వ్యవస్థ ఎంత వరకు జోక్యం చేసుకోవచ్చు ?

లేదా

(బి) ప్రభుత్వ పరిపాలనా చర్యలను ఏ కారణాల చేత న్యాయ స్థానాలు సమీక్షించవచ్చును ? ఇట్టి న్యాయ సమీక్షను ఏ యే రూపాలలో నిర్వహించవచ్చును ?

**14.** (a) Analyse the Constitutional Amendments made so far in relation to the Fundamental Rights guaranteed under Part III of the Constitution.

**OR**

(b) Write a critical note on the Emergency Powers under the Constitution and their misuse, if any.

(ఎ) భారత రాజ్యాంగంలోని మూడవ విభాగంలో పేర్కొన బడిన ప్రాథమిక హక్కులకు సంబంధించి ఇంతవరకు జరిగిన రాజ్యాంగ సవరణలను విశ్లేషించుము.

లేదా

(బి) మన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యవసర అధికారాలపై (Emergency Powers) విమర్శనాత్మక వివరణ వ్రాయండి. అదే విధంగా అట్టి అధికారాలు ఒకవేళ దురుపయోగపడినట్లయితే వాటిని కూడా వివరించండి.

**15.** (a) Analyse the aims and objectives of the Scheduled Castes and Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989. Explain whether such objectives have been achieved.

**OR**

(b) What are the Constitutional guarantees given to women ? Explain the role of the National Commission for Women in protecting the rights of the women.

(ఎ) షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధక) చట్టం, 1989 యొక్క ముఖ్యమైన ఆశయాలను మరియు ఉద్దేశాలను (లక్ష్యములను) విశ్లేషించుము. ఈ చట్టం ద్వారా అటువంటి ఆశయాలు మరియు ఉద్దేశాలు సాధించబడినాయో లేదో వివరించుము.

లేదా

(బి) మన దేశంలో మహిళలకు రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కులను వివరిస్తూ, మహిళల హక్కుల పరిరక్షణలో జాతీయ మహిళా కమిషన్ యొక్క పాత్రను విశ్లేషించుము.





SAKSHI